# పథకాలకు సీఎం కేసీఆర్ గ్యారెంటీ

- కాంగ్రెస్‌కు గ్యారెంటీ లేదు
- హస్తం పార్టీకి ఓటేస్తే అభివృద్ధి అటకెక్కడం ఖాయం
- మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా
- నిస్వార్థంగా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నా
- అంతా ఒక్కటై భారీ మెజార్టీ కట్టబెట్టాలి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- పల్లెల్లో అపూర్వ స్వాగతం

నెక్కొండ, నవంబర్ 17: బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సీఎం కేసీఆర్ గ్యారెంటీ అని, వారెంటీ లేని కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ ఎవరూ లేరని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. సూరిపల్లి, పత్తిపాక, సాయిరెడ్డిపల్లె, మహబూబ్‌నాయక్‌తండా, పిట్టకాయలబోడుతండా, రెడ్లవాడ, గొట్లకొండ, అజ్మీరా మంగ్యానాయక్‌తండా, రెడ్యానాయక్‌తండా, అలంకానిపేట, తోపనపల్లి, బొల్లికొండ, వెంకటాపురం, అప్పల్‌రావుపేటలో సుదర్శన్‌రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సీఎం కేసీఆర్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారని కొనియాడారు. సరైన నాయకుడు, అవగాహన లేని మోసపూరిత పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. గ్యారెంటీ లేని పార్టీ ఇస్తున్న వాగ్దానాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన తాను నిస్వార్థంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా అమలు కాని సంక్షేమ పథకాలు నర్సంపేటలో అమలవుతున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించడంతోపాటు ప్రతి గ్రామానికి, మండలకేంద్రానికి, తండాలకు లింక్ రోడ్లు నిర్మించామని వివరించారు. నర్సంపేటలో జిల్లాస్థాయి దవాఖాన నిర్మాణంతోపాటు మెడికల్ కాలేజీని మంజూరు చేయించినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నర్సంపేట నియోజకవర్గంలో ఎకరాకు రూ. 10 వేల చొప్పున రైతులకు పంట నష్టపరిహారం ఇప్పించామన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గం పరుగులు పెడుతున్నదని వివరించారు. పనులు కొనసాగాలంటే మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని పెద్ది కోరారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తూ నర్సంపేటను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపానని, ప్రజలంతా ఒక్కటై కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పల్లెలు, తండాల్లో అపూర్వ స్వాగతం

నెక్కొండ మండలంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి పల్లెలు, తండాల్లో అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది. బతుకమ్మలు, బోనాలతో మహిళలు ఎదురొచ్చి పెద్దికి వీరతిలకం దిద్దారు. గ్రామాలు, తండాల్లో డప్పుచప్పుళ్ల మధ్య పటాకులు కాలుస్తూ బీఆర్‌ఎస్‌కు జై కొట్టారు. ప్రచార ర్యాలీకి ప్రజలు భారీగా తరలొచ్చారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా గులాబీ జెండాలే దర్శనమిచ్చాయి. అభివృద్ధికే మా మద్దతంటూ గ్రామాలు, తండాల్లో ప్రజలు ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేశ్, జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, నెక్కొండ, రెడ్లవాడ, సూరిపల్లి సొసైటీ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, దామోదర్‌రెడ్డి, పీపీ అబ్దుల్ నబీ, బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, మండల నాయకులు గుంటుక సోమయ్య, గాదె భద్రయ్య, బొల్లెబోయిన వీరస్వామి, సుధీర్‌రెడ్డి, మాతంగిరాజు, కొణిజేటి భిక్షపతి, సర్పంచ్‌లు గీతాభాస్కర్, రావుల శ్రీలతాప్రసాద్, మాలోత్ పూర్ణ, అరవింద్, తులసి వెంకన్న, సరోజా వెంకన్న, ఫకీర్‌మియా, మాదాసు అనంతలక్ష్మీ రవి, గాడుదుల కుమార్, ఎంపీటీసీలు కర్నూరపు శ్రీనివాస్, బండారి వినయకుమారి శ్రీనివాసరావు, అపర్ణ రవీందర్‌రావు పాల్గొన్నారు.



రెడ్లవాడలో ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

## ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

నర్సంపేటరూరల్/చెన్నారావుపేట: నియోజకవర్గ ప్రజలు మరోసారి తనను ఆశీర్వదిస్తే నర్సంపేట డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన సింగన శ్రీనుతోపాటు మరికొంత మంది శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, పార్టీ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, ప్రధాన కార్యదర్శి మామిడి ఐలయ్య, వార్డు సభ్యులు ఉప్పుల రాజు, వంగ పురుషోత్తం పాల్గొన్నారు. అదేవిధంగా గురిజాలకు చెందిన ముదిరాజ్ సంఘం కార్యదర్శి కొక్కు రాజమౌళితో పాటు మరో ఐదుగురు బీఆర్‌ఎస్‌లో చేరగా, సుదర్శన్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ అన్న కోమల-రాజమల్లు, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, ఉపాధ్యక్షుడు మంచిక దేవేందర్, సంగెం శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలం గొల్లపల్లెకు చెందిన 20 కాంగ్రెస్ కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. కార్యక్రమంలో పార్టీ యూత్ మండల ఇన్‌చార్జి కృష్ణచైతన్యరెడ్డి, సర్పంచ్ రమేశ్, భరత్, సురేశ్ పాల్గొన్నారు.

**IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT WARANGAL**

SOP No. 11 of 2022

Between:
Alladi Venu Laxmi & others ...Plaintiffs

AND

Aditya Birla Sun life Insurance Company Ltd & anothers ...Respondents

**NOTICE**

To:
**R:3:- Whom so ever it may concern**

Please take notice that the above named plaintiffs had filed the above suit filed for application filed U/s. 372 of Indian Succession Act, 1925 filed for Policy Amount against the respondents in the above SOP you are the respondent no. 3 the said SOP are stands posted on 28-11-2023 for your appearance before the above said Hon'ble court at 10-30 a.m. either in person or through an advocate, failing which the matter will be declared ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //

Sd/- **Y. SREE RAGHAVA RAO** B.Com., LL.M
Advocate, Flat No. 491, H.No. 11-12-491, 'O'City Laxmipuram, (Old AJ Mills Colony), Warangal. Cell: 9849079560

**WANTED**

❖ మెడికల్ ఆఫీసర్ (పోస్ట్ - 1) 8367356765
MBBS పూర్తయి ఉండవలెను 8367056765

చివరి తేది : 25-11-2023 సాయంత్రం : 5 గంటల లోపు సంప్రదించగలరు.

చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులు
**INDIAN RED CROSS SOCIETY**
HANUMAKONDA District. # 2-7-941, Opp: Collectorate, Subedari, HNK.
ఈ అడ్రస్‌కు అప్లికేషన్స్ పంపగలరు. Email: ircshnk@gmail.com & ircshnk@yahoo.com

**APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కుమార్‌పల్లి శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్.

రూల్ 8(1) క్రింద
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కుమార్‌పల్లి శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం. 3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన హామీదారు(లు)తో సహా రుణగ్రహీతలు: **శ్రీ రాయ్ అరుణ్, తండ్రి రమణయ్య, R/o. ఫ్లాట్ నం. 401, 4వ అంతస్తు, ఇం.నం. 8-11/86/1, కొండూరువారి వీధి,** JPN **రోడ్, వరంగల్, వరంగల్ సిటీ మరియు** జిల్లా వారికి **27-10-2020** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **30-09-2020** నాటికి **రూ. 23,65,528/- (ఇరవై మూడు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు **01-10-2020** నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **15 నవంబర్, 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **30-09-2020** నాటికి **రూ. 23,65,528/- (ఇరవై మూడు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు **01-10-2020** నుండి దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కుమార్‌పల్లి శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరణ**

వరంగల్ జిల్లా, వరంగల్, JPN రోడ్, కొండూరువారి వీధి వద్దగల 439.01 చ.గజాల మొత్తంలో 37.90 చ.గజాల అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటాతో 1500.00 చ.అడుగుల విస్తీర్ణం, ఇం.నం. 8-11-86/1, 4వ అంతస్తులోగల ఫ్లాట్ నం. 401 కలిగిన నివాస ఫ్లాట్ గల ఆస్తి యావత్తూ మరియు **సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నం. 402, పడమర: ఖాళీ, ఉత్తరం: కారిడార్/ ఉమ్మడి త్రోవ, దక్షిణం: ఖాళీ.

**తేది: 15-11-2023**
ప్రదేశం: వరంగల్
**A/c No: 73143384082**

సం/-
**అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్,**
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**

**Form C-1**

**Declaration about criminal cases**

(As per the Judjemnt Dated 25 th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil)no. 536/2011 (Public intrest foundation&ors VS Union of India & Anr.)

Name and Adress of Candidate : **VINAY BHASKER DASYAM**
**H.No: 2-8-173, Waddepally,**
**Hanumakonda District - 506001.**
Name of the Political Party : **BHARAT RASHTRA SAMITHI**
Name of the Election : **GENERAL ELECTION TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
Name of The Constituency : **105-WARANGAL WEST**

I **VINAY BHASKER DASYAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of The Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | **Hon'ble High Court of Telangana** | **CRLA No. 321/2021** | **Pending adjudication before High Court of Telangana** | **Sec.174 (A), 147 of Railway Act. Allegations of trespass on to the railway track with banners and flags demanding for separate Telangana State** |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1. | **Special Sessions Judge for Trial of Criminal Cases relating to elected MP's and MLA's of the state of Telangana, Hyderabad 28-07-2021** | **Allegations of trespass on to the railway track with banners and flags demanding for separate Telangana State. Fine.** | **Fine. * But after filing of nomination The Hon'ble High Court is pleased to allow the appeal setting aside the Hon'ble lower court order. Therefore as a responsible Citizen I am giving this information.** |

In the case of election to council of state or election to legislative Council MLA's, mention the election concerned in place of Name of constituency.